నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

29 మే 2024
పేజీలు 8

06.

**అవంతిక**

తెలుగమ్మాయి, ఇండియన్ అమెరికన్ నటి అవంతిక వందనపునకు ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ఏప్రిల్ 9న ప్రకటించింది. 'మీన్ గర్ల్స్' సినిమాలో చేసిన నటనకు ఈ గౌరవం దక్కింది.

**పీటర్ హిగ్స్:** బ్రిటన్‌కు చెందిన భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత పీటర్ హిగ్స్ (94) ఏప్రిల్ 9న మరణించారు. 1964లో ఆయన కనుగొన్న ద్రవ్యరాశి కణ సిద్ధాంతానికి 2013లో ఫ్రాంకోయిస్ ఎంగ్లర్ట్‌తో కలిసి నోబెల్‌ను అందుకున్నారు.

# మహ్మద్ ప్రవక్త మనుమడి జ్ఞాపకార్థం హైదరాబాద్‌లో నిర్మించిన దర్గా?

## తెలంగాణ సామాజిక, సాంస్కృతిక చరిత్ర

**1. కింది వారిలో 'హైదరాబాద్ సోషల్ సర్వీస్ లీగ్' స్థాపకులు?**
1) వామనరావు నాయక్
2) కేశవరావు కోరాట్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) 1, 2

**2. 1938, నవంబర్ 29న ఉస్మానియా యూనివర్సిటీలో వందేమాతర ఉద్యమాన్ని ప్రారంభించింది?**
1) పీవీ నర్సింహారావు
2) అచ్యుతారెడ్డి
3) హయగ్రీవాచారి 4) ధర్మబిక్షం

**3. అసఫ్‌జాహీలు ఏ తెగకు చెందినవారు?**
1) తురానీ తెగ 2) ఇల్బరీ తెగ
3) ఐబక్ తెగ 4) కురుకునేల్

**4. కింది వాటిలో సరైనవి?**
1) అత్యధిక కాలం పాలించిన కుతుబ్‌షాహీ పాలకుడు అబ్దుల్లా కుతుబ్‌షా
2) ఇతడు ఆంగ్లేయులు గోల్కొండలో యథేచ్ఛగా వ్యాపారం చేసుకోవడానికి 1636లో బంగారు ఫర్మానా జారీ చేశాడు
3) 1 4) 1, 2

**5. కింది వాటిని జతపర్చండి?**
1. పురుషార్థసారం ఎ. సోమదేవ సూరి
2. యుక్తి చింతామణి బి. మల్లియ రేచన
3. కవి జనాశ్రయం సి. శివదేవయ్య
4. ప్రతాపరుద్ర యశోభూషణం డి. విద్యానాథుడు
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి

**6. తుమ్మలగూడెం శాసనం, రామతీర్థ శాసనం, చిక్కుళ్ల శాసనాలు ఎవరికి సంబంధించిన చరిత్రను తెలుపుతున్నాయి?**
1) వేములవాడ చాళుక్యులు
2) విష్ణుకుండినులు
3) ముదిగొండ చాళుక్యులు
4) ఇక్ష్వాకులు

**7. హైదరాబాద్ రాజ్యంలో మొట్టమొదటి రైల్వే లైన్ సికింద్రాబాద్–వాడి మధ్య ఏ నిజాం కాలంలో నిర్మించారు?**
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) మీర్ ఉస్మాన్ అలీఖాన్
3) నిజాం అలీఖాన్ 4) అఫ్జల్ ఉద్దౌలా

**8. ఏ శాతవాహన చక్రవర్తి కాలాన్ని ప్రాకృతంలో స్వర్ణయుగంగా భావిస్తారు?**
1) గౌతమీపుత్ర శాతకర్ణి
2) కుంతల శాతకర్ణి
3) హాలుడు 4) మొదటి శాతకర్ణి

**9. వ్యవసాయ అభివృద్ధికి కొన్ని చోట్ల బంగారు నాణేలు, లక్షల కొద్ది గోవులను, నాగళ్లను, భూమిని దానంగా ఇచ్చిన రాజు?**
1) వాశిష్టీపుత్ర శ్రీశాంతమూలుడు
2) వాశిష్టీపుత్ర శాతకర్ణి
3) వీరపురుష దత్తుడు
4) గౌతమీపుత్ర శాతకర్ణి

**10. 'వెయ్యి ఉరిల మర్రి' సంఘటనతో సంబంధం కలవారు?**
1) కుమ్రం భీం 2) రాంజీ గోండు
3) తుర్రెబాజ్ ఖాన్ 4) సర్వాయి పాపన్న

**11. 'యంగ్‌మెన్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ'ని స్థాపించినది?**
1) అఘోరనాథ ఛటోపాధ్యాయ
2) సోమసుందర మొదలియార్
3) మౌల్వీ అబ్దుల్ ఖయ్యూం
4) సురవరం ప్రతాపరెడ్డి

**12. హైదరాబాద్ అంబేద్కర్‌గా ప్రసిద్ధి చెందినది?**
1) భాగ్యరెడ్డి వర్మ
2) అరిగె రామస్వామి
3) బీఎస్ వెంకట్రావు 4) ఆదయ్య

**13. కింది వాటిలో సరైనవి?**
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ రాజకీయ సంస్కరణల కోసం 'అరవముదం అయ్యంగార్ కమిటీ'ని ఏర్పాటు చేశారు
2) ఆంధ్ర మహాసభ ఈ కమిటీ నివేదికను తిరస్కరించడం వల్ల ఈ కమిటీ సంస్కరణలు అమల్లోకి రాలేదు
3) 1 4) 1, 2

**14. బీరార్ ఒప్పందం–1853 ప్రకారం నసీరుద్దౌలా బ్రిటిష్ వారికి ఇచ్చిన ప్రాంతాలు?**
1) బీరార్ 2) రాయచూర్
3) ఉస్మానాబాద్ 4) అన్నీ

**15. 'ఉర్దూ చాజర్ (ఉర్దూ పితామహుడు)' గా ప్రసిద్ధి చెందిన కుతుబ్‌షాహీ సుల్తాన్?**
1) ఇబ్రహీం కులీకుతుబ్ షా
2) జంషీద్ కులీకుతుబ్ షా
3) హసన్ తానీషా
4) మహ్మద్ కులీ కుతుబ్ షా

**16. 'రెంటాల, దాచేపల్లి, కేశానపల్లి' శాసనాలు ఎవరికి సంబంధించినవి?**
1) శాతవాహనులు 2) ఇక్ష్వాకులు
3) విష్ణుకుండినులు 4) చాళుక్యులు

**17. మహ్మద్ ప్రవక్త మనుమడి జ్ఞాపకార్థం హైదరాబాద్‌లో నిర్మించిన దర్గా?**
1) పహాడీ షరీఫ్ దర్గా
2) జాన్‌పహాడ్ దర్గా
3) మౌలాలి దర్గా
4) షారాజు కట్టల్ దర్గా

**18. హైదరాబాద్ నుంచి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరిన మొదటి ముస్లిం?**
1) ముల్లా అబ్దుల్ ఖయ్యూం
2) షోయబుల్లా ఖాన్
3) గులాం మహ్మద్
4) మీర్ అక్బర్ అలీ

**19. జతపర్చండి?**

| పత్రికలు | సంపాదకులు |
|---|---|
| 1. భాగ్యనగర్ | ఎ. భాగ్యరెడ్డి వర్మ |
| 2. రయ్యత్ | బి. మందుముల నర్సింగరావు |
| 3. శోభ | సి. దేవులపల్లి రామానుజరావు |
| 4. హైదరాబాద్ బులిటిన్ | డి. రామానుజా చార్యులు |



1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
4) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి

**20. శాతవాహనుల కాలంలో 'మునుల గుట్ట' ఏ మత క్షేత్రంగా వర్ధిల్లింది?**
1) బౌద్ధ 2) జైన
3) శైవ 4) వైష్ణవ

**21. హాలుడు రచించిన 'గాథాసప్తశతి' ఏ దేవుడిని స్తుతిస్తూ ప్రారంభమవుతుంది?**
1) శివుడు 2) విష్ణువు
3) బ్రహ్మ 4) బుద్ధుడు

**22. కింది వాటిలో సరైనవి?**
1) హైదరాబాద్‌లో స్థాపించిన మొదటి తెలుగు పాఠశాల– వివేకవర్ధిని
2) ఆర్యసమాజ్ సభ్యులు అయిన కేశవరావు కోరాట్కర్, గణపతి హర్దికార్, వామనరావు నాయక్ ఈ పాఠశాలను స్థాపించారు
3) 2 4) 1, 2

**23. విజయనగర రాజ్యంలో ఏడేండ్లు గడిపిన కుతుబ్‌షాహీ సుల్తాన్?**
1) మహ్మద్ కులీకుతుబ్ షా
2) ఇబ్రహీం కుతుబ్ షా
3) జంషీద్ కుతుబ్ షా
4) అబుల్ హసన్ తానీషా

**24. సాలార్‌జంగ్ మ్యూజియాన్ని స్థాపించినది?**
1) సాలార్‌జంగ్–1 2) సాలార్‌జంగ్–2
3) సాలార్‌జంగ్–3 4) అందరూ

**25. బౌద్ధమత వ్యాప్తి కోసం బౌద్ధ సన్యాసులను శ్రీలంక, కశ్మీర్, టిబెట్ ప్రాంతాలకు పంపినది?**
1) ఉపాసిక బోధిశ్రీ 2) శాంతిశ్రీ
3) బాపిశ్రీ 4) షష్టీశ్రీ

**26. 'రసరత్నాకరం, ఆరోగ్యమంజరి, రసరంజని' గ్రంథాలను రచించినది?**
1) సోమదేవ సూరి
2) ఆచార్య నాగార్జునుడు
3) కాళిదాసు
4) పంప కవి

**27. 'సోలదగండడు (42 యుద్ధాలు గెలిచిన వీరుడు)'గా ప్రసిద్ధి చెందిన రాజు?**
1) మొదటి అరికేసరి
2) వినయాదిత్య యుద్ధమల్లుడు
3) మొదటి బద్దెగుడు
4) రెండో బద్దెగుడు

**28. ఉజ్జయిని పట్టణం గుర్తుతో నాణేలు ముద్రించిన శాతవాహన రాజు?**
1) శాతకర్ణి–1 2) శాతకర్ణి–2
3) గౌతమీపుత్ర శాతకర్ణి
4) యజ్ఞశ్రీ శాతకర్ణి

**29. శ్రీలంక రాకుమారి లీలావతిని సప్తగోదావరి వద్ద వివాహమాడిన శాతవాహన రాజు?**
1) శివశ్రీ శాతకర్ణి 2) హాలుడు
3) గుణాఢ్యుడు 4) యజ్ఞశ్రీ శాతకర్ణి

**30. శాతవాహన కాలంలో 'వధికులు' అంటే?**
1) నేతపనివారు 2) శిలలు చెక్కేవారు
3) వడ్రంగి వారు 4) మాంసాకారులు

**31. 'దక్షిణాది అశోకుడు'గా ప్రసిద్ధి చెందింది?**
1) గౌతమీపుత్ర శాతకర్ణి
2) వీరపురుష దత్తుడు
3) యజ్ఞశ్రీ శాతకర్ణి
4) ఆచార్య నాగార్జునుడు

**32. 'శ్రీపర్వతీయులు'గా పిలవబడ్డ రాజవంశం?**
1) ఇక్ష్వాకులు 2) విష్ణుకుండినులు
3) పల్లవులు 4) వాకాటకులు

**33. ఉత్తర భారతదేశంపై దండెత్తి లాట (గుజరాత్), మాళవ (మధ్యప్రదేశ్) ప్రాంతాలను జయించిన వేములవాడ చాళుక్య రాజు?**
1) రెండో నరసింహుడు
2) మొదటి అరికేసరి
3) వినయాదిత్య యుద్ధమల్లుడు
4) రెండో అరికేసరి

**34. 'కాకతీయ వంశవృక్ష' గురించి వివరించిన శాసనం?**
1) అనుమకొండ శాసనం
2) బయ్యారం చెరువు శాసనం
3) బీదర్ శాసనం
4) మాగల్లు శాసనం

**35. కాకతీయులు నిర్మించిన త్రికూట ఆలయాల్లో కనిపించని దేవుడు?**
1) శివుడు 2) విష్ణువు
3) బ్రహ్మ 4) సూర్యుడు

**36. రుద్రమదేవి మరణం గురించి తెలుపుతున్న శాసనం?**
1) చందుపట్ల శాసనం
2) చేబ్రోలు శాసనం
3) విలాసతామ్ర శాసనం
4) కోట గెల్వాట శాసనం

**37. 'చించెల' గ్రామం నుంచి అభివృద్ధి చెందిన నగరం?**
1) ఔరంగాబాద్ 2) గుల్బర్గా
3) ఉస్మానాబాద్ 4) హైదరాబాద్

**38. తెలంగాణలో తొలి ఉద్యమం గ్రంథాలయ ఉద్యమం అని పేర్కొన్నది?**
1) సురవరం ప్రతాపరెడ్డి
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) అఘోరనాథ ఛటోపాధ్యాయ
4) మందుముల నర్సింగరావు

**39. 1934లో గాంధీజీ హైదరాబాద్‌లో పర్యటించినప్పుడు హరిజన్ అనడాన్ని వ్యతిరేకించి తాము ఆదిహిందువులమని వాదించినది?**
1) పీ శ్యాంసుందర్ 2) పీసరి వెంకన్న
3) జేఎస్ ముత్తయ్య
4) ఎంఎల్ ఆదయ్య

**40. మోతీమహల్, గుల్షన్ మహల్, రోషన్ మహల్‌లను నిర్మించినది?**
1) నిజాం అలీ 2) సికిందర్ జా
3) నసీరుద్దౌలా 4) అఫ్జలుద్దౌలా

**41. సమ్మక్క–సారక్క జాతర తర్వాత తెలంగాణలో నిర్వహించే రెండో పెద్ద జాతరగా పరిగణిస్తున్నది?**
1) ఏడుపాయల జాతర
2) ముత్యాలమ్మ జాతర
3) గొల్లగట్టు జాతర
4) నాగోబా జాతర

**42. రాజధానిని ఔరంగాబాద్ నుంచి హైదరాబాద్‌కు మార్చిన నిజాం నవాబు?**
1) ముజఫర్ జంగ్
2) నిజాం అలీఖాన్
3) సలాబత్ జంగ్ 4) సికిందర్ ఝా

**43. 'ఆదిహిందూ లైబ్రరీ'ని స్థాపించింది?**
1) బీఎస్ వెంకట్రావు
2) భాగ్యరెడ్డి వర్మ 3) అరిగె రామస్వామి
4) బొజ్జం నర్సింలు

**సమాధానాలు**


| | | | |
|---|---|---|---|
| 1–4, | 2–2, | 3–1, | 4–4, |
| 5–3, | 6–2, | 7–1, | 8–3, |
| 9–1, | 10–2, | 11–1, | 12–3, |
| 13–4, | 14–4, | 15–1, | 16–2, |
| 17–3, | 18–1, | 19–1, | 20–2, |
| 21–1, | 22–4, | 23–2, | 24–3, |
| 25–1, | 26–2, | 27–3, | 28–1, |
| 29–2, | 30–3, | 31–2, | 32–1, |
| 33–1, | 34–2, | 35–3, | 36–1, |
| 37–4, | 38–1, | 39–2, | 40–1, |
| 41–3, | 42–2, | 43–1. | |

**సాసాల మల్లికార్జున్**
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కోరుట్ల



## నల్సార్‌లో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని 'నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా'లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.




- **కోర్సు:** ఎల్ఎల్ఎం (ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ లాస్)
- **సీట్ల సంఖ్య:** 19
- **కోర్సు కాలవ్యవధి:** రెండేండ్లు. ఇది ఫుల్‌టైం కోర్సు
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత
- **ఎంపిక:** ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 15
- **ప్రవేశ పరీక్ష తేదీ:** జూన్ 23
- **వెబ్‌సైట్:** https://www.nalsar.ac.in

## 'టీటీడీ'లో ఇంటర్ ప్రవేశాలు

తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఎస్పీడబ్ల్యూ, ఎస్వీ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- కాలేజీలు– సీట్లు
- శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల (తిరుపతి)–968 సీట్లు (బాలికలకు మాత్రమే)
- శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల (తిరుపతి)–792 సీట్లు (బాలురకు మాత్రమే)
- **బోధనా మాధ్యమం:** ఇంగ్లిష్, తెలుగు
- **అర్హతలు:** పదోతరగతి లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి
- **నోట్:** ఈ కాలేజీల్లో సీట్లు పొందిన వారికి ఉచిత విద్యతోపాటు వసతి సౌకర్యం ఉంటుంది
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 31
- **వెబ్‌సైట్:** https://admission.tirumala.org